# 14

# కనికరము చూపిన వ్యక్తి

## (2 రాజులు 6:18-23)

"అతనికేమి చెందవలసిందో అది పొందియున్నాడు." ఈ పద సముదాయాన్ని సామాన్యంగా మనం మంచి ఉద్దేశంతో ఉపయోగిస్తుంటాం: "అతనికి రావలసిన ప్రమోషన్ అతనికి వచ్చింది"; "అతనికెలాంటి మెప్పురావలసిందో వచ్చింది." చాలా తరచుగా దీన్ని వ్యతిరేక భావంతో వాడుకుంటాం: "వాడికి తగిన శాస్తి జరిగింది. వాడికి ఏమి జరుగునని అనుకున్నామో అది జరిగింది అలాగే జరిగింది" అంటుంటాం. ఈ లోక మానవాళి నమ్మేదేమంటే ఎవరికేది జరగాలనివుందో అదే జరుగుతుందని. క్రైస్తవునికి గొప్ప ఔన్నత్యమైన గమ్యాలున్నాయి: వాళ్ళకు తగిందేదో వాళ్ళకు యివ్వడం కాదు కాని వారికి అవసరమైందేదో యివ్వాలి. "కృప" అనే దాన్ని గురించి ఒకతను యిలా వివరిస్తున్నాడు: "కృప" లేక "కనికరం" అనేది "నీకు అవసరమైందేకాని దానికి నీవు అర్హుడవు కాదు."[1]

ఈ పాఠంలో ఎలీషాను పట్టుకోడానికి ఆరామీయుల రాజు తన సైన్యాన్ని పంపుట గురించి మనం పఠనం కొనసాగిస్తున్నాం. ఈ పఠనం చేస్తున్నప్పుడు మనం గమనించునదేమంటే, ఆ ప్రవక్త, ఆ సైన్యానికి అవసరమైందేదో యిచ్చాడు గాని వారు దేనికి అర్హులో దాన్ని మాత్రం యివ్వ లేదు. దీనికి నేను "కనికరం చూపిన వ్యక్తి" అని నామకరణం చేస్తున్నాను.

### అద్భుతమైన విడుదల (6:18, 19ఎ)

గడచిన పాఠంలో, ఎలీషా యొక్క సేవకుడు దేవుని సైన్యాలను తన కళ్ళారా చూచాడని ఆ గొప్ప సైన్యం అంత్యంత శక్తి సామర్థ్యాలతో ఆరాము సేనలకు మించివుంది. బహుశ అతడు అప్పుడు యిలా అనుకొనివుండొచ్చు, "ఆహా! ఎంత గొప్ప విషయం మనకు రక్షణ దొరికింది, దేవుని సైన్యం ఆరామీయుల సైన్యాన్ని పూర్తిగా నాశనం చేస్తుంది, తలవంపులు చేస్తుంది" అని. ఒకవేళ యిలాంటి ఉద్దేశంతోనే గనుక అతడున్నట్టయితే, అతడెంతో నిరుత్సాహానికి గురవవలసివచ్చేది, ఎందుకంటే ఆ విధానంతో వారిని తప్పిద్దామని దేవుడు ఉద్దేశించలేదు. ఒకవేళ దేవుడు ఆ సైన్యాన్ని ఓడించి నాశనం చేసివుంటే ఆరాము రాజు మరొక జట్టు సైన్యాన్ని మరలా పంపించియుండేవాడు. కాని దేవుని ఉద్దేశం మరోవిధంగావున్నది. ఆయన ఆరామీయులకు ఇశ్రాయేలు రాజుకు విలువైన పాఠాలను నేర్పించాలని.

ఎలీషా అతని సేవకుడు ఆ పట్టణం బయటకు వెళ్ళి[2] సైన్యంవున్న దగ్గర చూస్తున్నారు (18ఎ వచనం). తన సేవకుని కళ్ళు తెరిపించమని ప్రవక్త దేవున్ని ప్రార్థించాడు; యిప్పుడు, సైన్యం దగ్గరకు వచ్చినప్పుడు సైన్యం కళ్ళను మూయండి అని ప్రార్థించాడు: "ఈ జనులను అంధత్వముతో మొత్తుమని యెహోవాను వేడుకొనెను" (18బి వచనం).

ఈ గ్రుడ్డితనం బహుశ భౌతికమైనదైయుండవచ్చు. (రెండు లేక మూడు వందల మంది సైనికులు ఒకరి భుజాలు ఒకరు తడుముకుంటూ దారి వెతుక్కోలేక పోతున్నట్టు నేను

చూస్తున్నాను!) ఈ అంధత్వం అనేది భౌతికమైనది దానికి ఉన్న సమస్య మనకు తెలుసు. ఈ సైనికులందరు హఠాత్తుగా అంధత్వాన్ని పొందడం అంటే ఎంత భయాన్ని కలిగిస్తుందో? యిక ఆ చీకటిలోనుండి ఎవరో కనపడని వ్యక్తి, తెలియని వ్యక్తి మాట్లాడుతుంటే యింకా వారికి ఎంత భయం కలుగుతుందో ఊహించుకోగలమా? G. రాలిన్‌సన్‌గారు యిలా ఉద్దేశపడుతున్నాడు, "అది ఎవరో అని వారు అనుమానించేవారు, యితరులను విచారించేవారు, వెనువెంటనే తిరుగు ముఖం పట్టేవారు."[3] ఏదిఎలావున్నా వారు ఈ అంధత్వంతో మొత్తబడినవెంటనే ఆ హడావిడిలో ఏదో దారిన బోయే దానయ్య సంగతి మనకెందుకు అన్న తలంపుతో ఆసక్తి చూపించేవారు కాదు.

యిక్కడ "అంధత్వం" అని వాడబడిన హెబ్రీ పదాన్ని మరియు ఆంగ్లములోను వాడబడిన పదం గమనించినట్టయితే అది భౌతికపరమైన అంధత్వం అనేదానికి సరిపోదు. యిక్కడ "అంధత్వం" అంటే ఆలోచించడానికి, సరిగా గుర్తించడానికి సరైన అవగాహన లేకపోవడాన్ని తెల్పుతుంది.[4] 18వ వచనంలో చెప్పబడిన అంధత్వాన్ని గురించి అనేకమంది రచయితలు ఏమంటున్నారంటే అది మానసిక అంధత్వం ఎందుకంటే ఆ సైన్యం ఎలీషాను నమ్మి అతన్ని అనుసరించాలని ఉద్దేశించబడింది కాబట్టి. ఈ విధమైన ముగింపుకు ఎన్నెన్నో కారణాలున్నాయి. మొదటిగా, చూచినట్టయితే ఎలీషా తన సేవకుని కళ్ళను తెరువమని దేవునికి ప్రార్థన చేయడం. అతని మనో నేత్రాలు తెరవమని మాత్రమే: తర్వాత ఎలీషా శత్రువుల యొక్క నేత్రాలు మూయవలసిందిగా ప్రార్థించినప్పుడు అతని ఉద్దేశం వారి భౌతిక నేత్రాలు అని మాత్రమే. రెండవదిగా "అంధత్వం" అనే హెబ్రీ పదం ఆదికాండం 19:11లో ఉపయోగించబడింది. ఆదికాండం 19:11ను గురించి అనేకమంది వ్యాఖ్యాన కర్తలు వ్రాస్తు దాని అంధత్వం మానసిక నేత్రాలు అని మాత్రమే గాని జాతీయ నేత్రాలు కాదు అని అంటారు. మూడవదిగా "అంధత్వం" గురించి బైబిలు కూడ ఆత్మీయ లేక మానసిక అంధత్వం అనే చెబుతుంది. అంతేకాని భౌతికపరమైన అంధత్వం కాదు (మత్తయి 15:14; 23:16; 2 పేతురు 1:9; ప్రకటన 3:17 చూడు).

ఆరామీ సైన్యం పట్ల ఎలీషాకు అలాంటి ఏదో ఒక ఉద్దేశం ఉంటే ఉండవచ్చుగాని దేవుడు మాత్రం అతని ప్రార్థన ఆలకించాడు జవాబునిచ్చాడు, "ఆయన ఎలీషా చేసిన ప్రార్థన చొప్పున వారిని అంధత్వముతో మొత్తెను" (2 రాజులు 6:18సి).

"ఇది పట్టణముకాదు, మీరు నా వెంట వచ్చినయెడల మీరు వెదకువానియొద్దకు మిమ్మును తీసికొని పోదునని వారితో చెప్పెను" (19ఎ వచనం). ఎలీషా ఈ సైనికులతో అబద్ధం ఆడినాడా అందుకోసం మనం అతన్ని ఒకవేళ ఆక్షేపించవలెనా అన్నదాన్ని గురించి పుంఖాను పుంఖాలుగా రచనలు చేయబడినవి. మూడు విదాలుగా విమర్శలు చేయబడినవి:

- శత్రువులతో పోరాడ్డానికి ఎలీషా దేవుని యొక్క ప్రతినిధి. ప్రస్తుత పాఠ్య సరళిలో మనం చూచినట్టయితే అతడు మోయాబీయులు నీటిని చూచి రక్తం అని అలోచించేటట్టు చేశాడు (3:22-24). యిక రాబోయే పాఠాల్లో, అతడు ఆరామీ సైన్యాన్ని పారద్రోలడం చూస్తున్నాం. "వారు రథముల ధ్వనియు గుఱ్ఱముల ధ్వనియు విని భయపడిపారిపోయేలా చేశాడు" (7:6). జేమిసన్, షాసెల్ మరియు బ్రౌన్ అనే పండితులు ఎలీషా మాటల

గురించి యిలా అంటున్నారు, "అతని మాటలు యుద్ధ వ్యూహరచనా విధానంతో పోల్చి గమనించాలి అవి సామాన్యంగా యుద్ధ సమయంలో అనుసరించాల్సిన విధానంలోనే ఉన్నాయి తప్పేమి లేదు"[6] అంటారు. రాలిన్‌సన్‌గారైతే యింకా యిలా అంటున్నారు, "నీతి నియమావళులు పాటించి ఆలోచించినట్టయితే ప్రజావ్యతిరేక శత్రువును అలా తప్పుదారి పట్టించడం చట్టపరమైనది" అంటున్నాడు.[7]

- ఎలీషా మాటలు కొంత సందేహార్థాలతో ఉన్నప్పటికి "అతడు అన్న మాటలు అసత్యాలేమి కాదు" దోతాను అతడు కాపురమున్న పట్టణం *కాదు* – అతడు జీవించింది సమరయ – వారిని అతను వారు వెదుకుతున్న మనిషి (తన దగ్గరకు) దగ్గరకు "తెచ్చాడు."
- మనం పాత నిబంధనలోని పాత్రల ద్వారా ఎంతో నేర్చుకోవచ్చును (రోమీయులకు 15:4), అంతేగాని క్రొత్త నిబంధన నియమాలను ఆధారం చేసుకొని వారికి తీర్పుతీర్చడం ఏమంత మంచిది కాదు.

ఆరామీయులు ఎలీషాను అనుసరించుటకు ఒప్పుకొన్నారు. ఆ సమూహం దక్షిణవైపుగా సాగినారు. ఆ దృశ్యం చూడ్డానికి ఎంత కనులవిందుగాయున్నదో చెప్పలేం: ప్రవక్త అతని సేవకుడు ఆ భయకంపితులైన వందల మంది సైనికులతో కదం తొక్కారు.

**భయకంపితుడైన రాజు (6:19బి–23)**

చిట్టచివరకు సమరయ పట్టణానికి చేరుకున్నారు (19బి వచనం). అంతట ఎలీషా తనతో కూడ ఆరామీయుల మహా సేనలతో సహా ఆ పట్టణ ద్వారాల్లో ప్రవేశించేసరికి ఆ పట్టణంలో ఎంత అలజడి ఆశ్చర్యాలు ప్రజల్లో ఎక్కడలేని ఉత్కంఠ చోటుచేసుకున్నాయో మీరు ఊహించగలరా? ఆ ద్వారాల దగ్గర కాపలాదారున్ని ఏదో ఒక విధంగా సముదాయించి ద్వారాలు తెరపించాడు, ఆ సైన్యాన్ని పట్టణం మధ్యలోకి నడిపించాడు (20ఎ, డి వచనం) – రాజ దర్బారుదాకా నడిపించాడు (21ఎ వచనం). తర్వాత ప్రవక్త ప్రార్థన చేశాడు, "యెహోవా వీరు చూచునట్లు వీరి కండ్లను తెరవుమని ప్రార్థినచేయగా" (20బి వచనం).

"యెహోవా వారి కండ్లను తెరువజేసెను గనుక వారు తాము షోమ్రోను మధ్య ఉన్నామని తెలిసికొనిరి" (20సి వచనం). వారి మనసులు నిమ్మళమయ్యాయి, వారి దృష్టి తిరిగివచ్చింది. వారిక చుట్టూ చూడడం మొదలుపెట్టారు. వారు చూచిన దానిబట్టి వారెంతో చలించివుంటారు. ఎలీషా తనమాట నిలబెట్టుకున్నాడు. మీరు ఎవరికోసం వెతుకుచున్నారో ఆ వ్యక్తి దగ్గరకు ఎలీషా తీసుకు వచ్చాడు: అతడు వాళ్ళముందు నిలిచియున్నాడు సరే, అదొక్కటి మాత్రమే కాదు వారు చూచింది. వారు దోతానును చుట్టుముట్టారు – సమరయవారు వీరిని చుట్టు ముట్టారు, ఇశ్రాయేలు రాజు యొక్క సంరక్షకులు వీరంతా పూర్తి ఆయుధాలను వీరివైపుకు ఎక్కిపెట్టివుంచారు!

రాజుకు ఈ వర్తమానం తెలిసింది వెంటనే అతడు రంగంలో ప్రవేశించాడు. ఆరామీయుల సైన్యాలను చూడగానే ఎంతో కంగారు పడ్డాడు. ఎలీషాతో యిలా అన్నాడు, "నాయనా, వీరిని కొట్టుదునా, కొట్టుదునా? అని ఎలీషా అడుగగా" (21 వచనం). "యిక్కడ నా తండ్రి" అనడం

ఎంతో గౌరవ ప్రదమైనది. ఆపదనుండి తప్పించుకోడానికి వాడే పదం. ప్రస్తుతానికి రాజు ప్రవక్తకు గౌరవం చూపిస్తున్నాడు.[9] బెన్హదదు వలనుండి తప్పించుకోడానికి ఎలీషా అతనికి సహాయం చేశాడు, ఇప్పుడు ఎలీషా బెన్హదదు యొక్క గొప్ప సైనిక దళాన్ని పట్టివేశాడు. "వారిని చంపమంటారా, వారిని చంపమంటారా అనేది" తొందరపాటును తెలియజేస్తుంది. నా మనసులోనైతే ఒక ఆలోచన కల్గుతుంది. అదేమంటే, ఆ రాజు ఎక్కడలేని ఉత్సాహంతో గంతులేస్తుండవచ్చని. అదేమంటే ఆ రాజు ఎక్కడ లేని ఉత్సాహంతో గంతులేస్తుండవచ్చని.

ఎలీషా జవాబిచ్చాడు, "నీవు చంపడానికి వీల్లేదు" (22ఎ వచనం). వారంతా దేవుడు చెరపట్టినవారు, యోరాము వారిని పట్టుకోలేదు. రాబర్ట్ వెన్స్లీయ్ ఒక పాఠాన్ని ప్రతిపాదిస్తున్నాడు; అది ఇశ్రాయేలీయులు నేర్చుకోవాలని కోరుతున్నాడు "ఇశ్రాయేలీయుల క్షేమమంతా దేవునియందున్నదని అంతే గాని మిలటరీ దళాలమీద గాని యుద్ధ వ్యూహాలమీదగాని ఆధారపడలేదు."[10]

"నీ కత్తిచేతను నీ వింటిచేతను నీవు చెరపట్టిన వారినైనను కొట్టుదువా?"[11] (22ఎ వచనం) అని ఎలీషా రాజును అడుగగా, దానికి వెంటనే వచ్చిన జవాబు "కాదు." చట్టప్రకారం యుద్ధ ఖైదీలను ఆ విధంగా శిక్షంచకూడదు. అలాంటప్పుడు, తాను పట్టుకొనని వారిని యోరాము ఎందుకు చంపుతాడు?

"ఈ సైనికులకు ఏమికావాలి" అని అడిగే *సమయమిదే?* గతంలో వారు దేవుని ప్రజలను ఎంతో కష్ట పెట్టారు. తర్వాత వారి ఉద్దేశమేమంటే, దేవుని ప్రవక్తను చెరపెట్టాలి, చంపాలి అని. అందువల్ల వాళ్ళకు జరగాల్సిన శాస్తి ఏమంటే ఎంత కఠినమైన శిక్షనైనా ఎదుర్కోవాలి, చివరకు చావునైనా ఎదుర్కొనవలసివుంది. కాని దేవునికి వేరే ఉద్దేశం ప్రణాళికవుంది. ఒకవేళ బెన్హదదు వారిని గనుక నాశనం చేసివుంటే బెన్హదదు మరొక సైన్యాన్ని పంపించియుండేవాడు. దేవుని మనసులో వేరే కార్యక్రమంవుంది కాబట్టి ఆయన ఆరామీయులకు వారికేమి *చెందవలసియున్నదో* అది యివ్వలేదు కాని వారికి *అవసరమైందేదో* ఆయన యిచ్చాడు.

ఇప్పుడు వారికి కావలసిందేది? ముందుగా, వారికి శక్తి సామర్థ్యాలు సమకూడటం కావాలి. ఆ రాత్రంతా పన్నెండు మైళ్ళ సుదీర్ఘ కవాతుచెయ్యవలసి వచ్చింది. రెండవదిగా వారు ఆరాముకు వెళ్ళాలి – వారివారి కుటుంబాలుకు వెళ్ళవలసివుంది. అప్పుడు ఎలీషా రాజుతో యిలా అన్నాడు, "వారికి భోజనము పెట్టించి వారి తిని త్రాగిన తర్వాత వారు తమ యజమానుని యొద్దకు వెళ్ళుదురని చెప్పెను" (22సి వచనం).

తన శత్రువులకు ఆహారం పెట్టి వారిని విడుదల చేయమని ప్రవక్త చెప్పడం యోరాముకు ఆశ్చర్యం కలిగించలేదా? సరే ఎలీషా చెప్పినట్టే అతడు చేశాడు, అంతే కాదు, యింకా ఎక్కువే చేశాడు. "అతడు వారికొక విందుచేశాడు" (23ఎ వచనం).

## ఒక అద్భుతమైన ఫలితం (6:23)

రాజే ఆశ్చర్పడివుంటే, ఆరామీ సైనికులు యింకా అత్యధికంగా ఆశ్చర్యపడివుంటారు. వారిని విందు శాలకు నడిపించగా ఆ బల్లలమీద ఉన్న విస్తారమైన ఆహార పధార్థాలను చూచి పట్టలేనంత ఆశ్చర్యంతో ఉప్పొంగిపోయి ఉంటాడు అని వాళ్ళ ఆలోచనలను నేను ఊహించుకుంటున్నాను: "ఒకవేళ దీనివెనుక ఏదైనా మోసమున్నదా? ఈ ఆహారంలో ఏమన్నా కలిపినారా?" అంటూ అనుమానంతోనే కొంచెం కొంచెం నోట్లో పెట్టుకొని రుచిచూచారు;

ఏమికాలేదు, యిక వారు బహుశ ఎంతో యిష్టంగ లొట్టలేసుకుంటూ కడుపులనిండా భోంచేశారని నేననుకుంటాన్నాను.

ఆ సైన్యం అంతా తిని త్రాగింతర్వాత రాజు సైన్యం వాళ్ళదారిన వారిని పంపించాడు వారు ఆరాము దారిపట్టినారు (23బి వచనం). బహుశ వారు యింకా అనుమానంతోవున్నారు; నడిచేటప్పుడు అటుయిటు జాగ్రత్తగా చూడడం, ఒకవేళ రాజుయొక్క విలుకాండ్రు వెనుకనుండి బాణాలు ఎక్కుపెట్టి తమపై కొడతారేమోనని. ఎలాంటి ఆందోళన లేకపోవడంతో, త్వరత్వరగా వారు ప్రయాణం చేశారు. దార్లో వారి ఆనందోహాలు, నవ్వులు, కేకలు, జరిగిన సంగతులను గురించి వారు ముచ్చట మీద ముచ్చట్లాడుకోవడం నేను వింటున్నట్లనిపిస్తుంది నాకు.

ఈ విధంగా, "వారు యజమాని" దగ్గర కెళ్ళినారు (23సి వచనం): వారు దోతాను దాటుకుంటూ కొండలు గుట్టలు దాటుకుంటూ ఆరాము చేరుకున్నారు. చివరకు వారు దమస్కు చేరుకున్నారు. వారు పట్టణంలో వచ్చారో లేదో పుకార్లు షికార్లు చేశాయి: "ఓ మన సైన్యం తిరిగొచ్చేసింది!" వారు రాజనగరు ప్రవేశించి రాజు గృహాన్ని సమీపించారో లేదో రాజు ఎదురుగావచ్చి వారిని కలుసుకున్నాడు. ఈ సందర్భాన్ని సన్నివేశాన్ని గురించి వెయిన్ కిల్‌పాట్రిక్‌గారు యిలా వ్రాస్తున్నారు. ఆ సంభాషణ యిలా ఉన్నది:

> రాజు తన ప్రధాన సైన్యాధికారిని ప్రశ్నించాడు,
> "ఆ ప్రవక్తను కనుగొన్నారా?"
> "ఆ, కనుగొన్నాం."
> "మరి అతన్ని చంపిపారేశారా?"
> "లేదండి."
> "మరి అతన్ని తీసుకొనివచ్చారా?"
> "అబ్బే లేదండి."
>
> రాజుకు ఎక్కడలేలి కంగారు కలిగింది, కోపం కూడవచ్చింది, "మీరు ప్రవక్తను కనుగొన్నప్పుడు అతన్నెందుకు వెంటనే చంపలేదు, సరే చంపలేదనుకో అతన్ని బంధించి తీసుకురాలే*దెందుకు*?" గదమాయించాడు రాజు.
>
> అయ్యో! రాజా "మీరు దయచేసి కొంత నిదానిస్తారా, మేము చెప్పేది వింటారా, మేము చెప్పేది మీరు నమ్ముతారో నమ్మరో అని నాకనుమానం!" జవాబిచ్చాడు సైన్యాధికారి.[12]

ఎలీషా ఆరామీ సైన్యాన్ని ఈ విధంగా తన యిష్ట ప్రకారం నడిపించడం ద్వారా ఫలితమేంటి? 23 వచనంలో ముగిస్తుందో చూద్దాం: "అప్పటినుండి సిరియనుల దండువారు ఇశ్రాయేలు దేశములోనికి వచ్చుట మానిపోయెను." అప్పటినుండి ఆ కొల్లపెట్టే ఆరామీయుల సైన్యం ఇశ్రాయేలులో అడుగుపెట్టనే పెట్టలేదు. కాబట్టి ఆ సైన్యానికి ఏది కావాలో అది యివ్వబడింది. కాని వారికి చెందవలసింది మాత్రం యివ్వబడలేదు అందువల్ల శాంతిచేకూరింది. బహుశ ఆ శాంతియుత పరిస్థితులు కొంత కాలం మట్టుకే ఉండి యుండవచ్చు (24 వచనం చూడు); దీన్ని మనం యుద్ధం అంతటిలో ఆపుచేయబడిందని కాని, లేదా యుద్ధానికి యుద్ధానికి గల విరామ సమయమని కాని భావించవచ్చు. ఏది ఎలావున్నా అది శాంతియుత సమయమే.

ఆరాము రాజు అప్పటినుండి తన సైన్యాలను ఇశ్రాయేలు పైకి పంపడం ఆపివేశాడెందుకు? ఒకవేళ యోరాము యొక్క ఔధార్యాన్నిబట్టి చల్లించిపోయాడా? ఇశ్రాయేలు పైకి తన

సేనలను పంపడం అంతా వృథా ప్రయాస ఎందుచేతనంటే కత్తి దూయకుండానే ఎంత పెద్ద సైన్యాన్నయినా యిట్టే బంధించగలరని, మరియు తన ప్రతి ఆలోచన ఇశ్రాయేలులోని ప్రవక్త ఎరిగియున్నాడని కదా? మనకు బెన్హదదు ఉద్దేశాలేంటో అర్థం కావు, కాని మనకు ఎంతో ఆసక్తివంతమైన ఫలితాలను మనం గమనించాలి: శాంతికి కాముకులు కనికరమును చూపడంలోవున్న ప్రాధాన్యతను గుర్తించగలము.

ఎన్నో సంవత్సరాలనుండి కొందరు వ్యక్తులతో మాట్లాడిన అనుభవం ఉంది. వారికి యితరులకు "వారికి తగినది యివ్వడంలో" ఎంతో ధన్యతవుందో అన్న అనుభవం ఉండి వున్నవాళ్ళు. కాబట్టి ఎప్పుడైనా మన శత్రువులను మనం పరామర్శించేటప్పుడు మనం దయతో బాధ్యతతో మనం వ్యవహరించి వారికి తగినది యివ్వడం అంటే అది "అతనికి గాని ఆమెకు గాని అది తగిందికాదని నాకనిపిస్తుంది." మనం ఈ పాఠాన్నుండి ఏదైనా నేర్చుకోవాలి అనుకుంటే, మన ప్రత్యర్థులకు వారికి తగినది యివ్వడం కాదు గాని ఆ సమయానికి ఏది వారికి కావాలో అదే యివ్వాలని మనం నేర్చుకోవాలి. ఒక వ్యక్తికి కఠినమైన మాటలు, చెడుగా పరామర్శించడం అప్పటికి తగిందనుకోండి. కాని "వారికేం కావాలి అని మొదటిగా అడగండి?" అతడు కనికరం కావాలి అంటే? అంతడు ప్రేమకావాలి అంటే? ప్రేమ ఆ సమయంలో వారికి తగిందికాదు గాని వారికి అవసరమైంది ప్రేమ మాత్రమే.

యేసుకూడ ప్రజలకు తగినదేదో వారికి యివ్వలేదు గాని వారికి అవసరమైనదేదో దాన్నే యిచ్చాడు. కొండమీది ప్రసంగంలో ఆయన ఈ విషయం గురించి ప్రస్తావించినాడు,

> నీ పొరుగువాని ప్రేమించి, నీ శత్రువును ద్వేషించుమని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా; నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి. ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు. మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులును ఆలాగు చేయుచున్నారు గదా. మీ సహోదరులకు మాత్రము వందనము చేసినయెడల మీరు ఎక్కువ చేయుచున్నదేమి? అన్యజనులును అలాగు చేయుచున్నారు గదా. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు (మత్తయి 5:43–48; చూడు లూకా 6:27–36).

రోమీయులకు వ్రాసిన పత్రికలో ఈ సత్యాన్ని పౌలు నొక్కి వక్కాణిస్తున్నాడు:

> ... చేతనైనంతమట్టుకు అందరితో శాంతి యుతంగా సుఖంగా వుండండి మీకై మీరు పగ తీర్చుకోవద్దు, నీ పగవాడు ఆకలిగొనినయెడల వానికి భోజనము పెట్టుము, దప్పిగొనినయెడల వానికి దాహమిమ్ము అట్లు చేయుటచేత వాని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు యెహోవా అందుకు నీకు ప్రతిఫలమిచ్చును [సామెతలు 25:21, 22 చూడు]. కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము (రోమీయులకు 12:18–21).

మీరు యితరులకు వారికి తగింది యివ్వడానికి బదులు, వారికి కావలసింది యిచ్చినట్ట యితే శాంతి లభిస్తుందంటారా? కాదు, అన్ని సార్లు కాదు. అయినప్పటికి ప్రభువు నిన్నేమి చేయమని చెప్పినాడో అది చేశామన్న సంతృప్తి మాలోమిగులుతుంది. "అందరు

మనుష్యులతో శాంతి యుతంగా ఉండడానికి" చేయవలసిందేదో నీవు చేసియున్నావు అంతే. "పిల్లలవలె అమాయకంగ ప్రవర్తించడంవల్ల మనకెలాంటి బాధ కలుగదు తరుచుగా మేలే కలుగుతుంది." ఒక విషయం ఎంతో స్పష్టమైనదేమంటే, "అంతటిని సద్దుమణిగేలా" చేస్తుంది. (పగతీర్చుకోవడం) ఎప్పటికి శాంతిని సమకూర్చదు, యింకా ద్వేషాన్ని గాయాన్ని రేపుతుంది. కాబట్టి శాంతికి ఒకే ఒక నిరీక్షణా మార్గమేమంటే ప్రజలకు ఏది తగిందో యివ్వడం కాదుగాని ఏదికావాలెనో అది యివ్వడం.

ఈ రోజుల్లో ఎంతో ఉత్కంఠ వేదనతో కూడిన పరిస్థితులు వ్యాపిస్తూ ఉండవచ్చు: భార్యభర్తల మధ్య అసమ్మతితోకూడిన పరిస్థితులు; తలిదండ్రుల మధ్య పిల్లల మధ్య, మన యిరుగు పొరుగువారికి మనకు మధ్య, ప్రభుత్వ వ్యతిరేకతల మధ్య. అంతేకాదు దేశదేశాల మధ్య విబేధాలు, అంటే ప్రస్తుతం ఇశ్రాయేలు ఆరాముల మధ్య ఎలావున్నదో అలా. యిలాంటి సందర్భాల్లో ప్రత్యర్థులు మన ప్రభువు చూపిన వ్యూహాపరమైన విధాన్ని అనుసరిస్తే ఎంత బాగుంటుందో? "నా వ్యతిరేకికి ఏది సరైనదో ఏది తగినదో దాన్ని యివ్వకుండ అతనికి కావలసిందేదో అది యిస్తే ఎంత మెరుగుగా వుంటుంది" అది గనుక సంభవిస్తే అనేక సందర్భాల్లో నేను దాని ఫలితాలను ప్రకటించడం, సంతోషించడం జరుగుతుంది. అనేక వ్యతిరేకతలు యిట్టే సమసిపోతాయి." ఈ కల్లోల జగత్తులో యిది సంభవించడం లేదు, సంభవించదు కూడ కాని అది నీ జీవితంలో నా జీవితంలో జరగాలని దేవున్నెంతగానో ప్రార్థిస్తున్నాను. రండి మనం "సఖ్యమైతే అందరితో సమాధానంగా" ప్రేమానుబంధాలతో జీవిద్దాం.

## ముగింపు

యిక్కడ మనం ఒక ప్రత్యేకతను గమనిస్తున్నాం, ఎలీషా అనేక రీతులుగా క్రీస్తుకు సాదృశ్యంగా ఉన్నాడు. ఇతనిలా పాత నిబంధన ప్రవక్తల్లో ఎవరూ లేరు సుమా! యిప్పటి మన పాఠంలో అంతకంటే మించిన ప్రదర్శన మరేది మనం చూడం. అదేమంటే, తన శత్రువులకు ఏది తగిందో అతడు యివ్వలేదు కాని ఏది కావాలో దాన్నిచ్చాడు. అదే ప్రభువైన యేసు మనపట్ల చేసింది. మనకు తగినది శాశ్వతమైన శిక్ష (రోమీయులకు 3:23; 6:23). మనకు కావలసింది ఏంటి? మనకొరకు ఒకరు మరణించవలసియున్నది, మనకు నిత్య విమోచన సంపాదించవలసి యున్నది కదా? క్రీస్తు నీ కొరకు చేసినదాన్ని నీవు అభినందిస్తున్నావా? ఆయన పిలుపును నీవు అంగీకరించినట్టయితే? ఆయన నిన్ను ఏమి చేయాలని కోరుచున్నాడో అలాగే చేయుము ఆయన ప్రేమగల్గిన పిలుపుకు అంగీకరించుము; విధేయత చూపుము (మత్తయి 11:28–30). ఆటు తర్వాత నీకు నీవు ఎంతో కోరుకున్న శాంతి సమాధానాలు లభిస్తాయి: దేవునితో సమాధానం లభిస్తుంది (రోమీయులకు 5:1). ఈ రోజే రమ్ము!

---

సూచనలు

[1]S. M. Lindsay, quoted in C. Roy Angell, *Baskets of Silver* (Nashville: Broadman Press, 1955), 49. [2]దోతాను కొండల మీద కట్టబడినది అందువల్ల చుట్టూవున్న సైన్యం ఎలీషానొద్దకు "దిగి" వెళ్ళ లేదు. "వారు అతనివద్దకు దిగివచ్చారు" అనే మాటకున్న అర్థాన్ని వేదాంతాలు అంగీకరించడం లేదు. దీన్ని ఎలా చెప్పవచ్చుంటే, ఆరామీయుల

సైన్యం కొండ ఎక్కి ఎలీషా నివాసానికి దిగి వెళ్ళినారు అని గదా ఉండవలసింది? లేదా దూతలు ఎలీషా "నొద్దకు దిగి" వచ్చిన తర్వాత ప్రవక్త, ప్రభువా ఈ సైన్యం యొక్క కళ్ళుమూయండి అని ప్రార్థించాడు గదా? కొందరంటారు "వారు" అనేది ఎలీషాకు వర్తిస్తుంది, అతని సేవకునికి వర్తిస్తుంది అని. "అతడు" అంటే సామూహిక నామవాచకము అది ఆరామీయుల సైన్యానంతటికి వర్తిస్తుంది. [3]G. Rawlinson, "2 Kings," *The Pulpit Commentary*, vol. 5, *1 & 2 Kings*, ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 122. [4]Encarta© World English Dictionary, Microsoft Word Ver. 10, Microsoft Corporation, Redmond, Wash., 1999. [5]C. F. Keil and F. Delitzsch, "1 and 2 Kings," *Commentary on the Old Testamen*t, vol. 3, *1 and 2 Kings, 1 and 2 Chronicles, Ezra, Nehemiah, Esther* (Peabody, Mass.: Hendrickson Publishers, 1989), 326; James E. Smith, *The Books of History*, Old Testament Survery Series (Joplin, Mo.: College Press Publishing Co., 1995), 568; Clyde M. Miller, *First and Second Kings,* The Living Word Commentary series, vol. 7 (Abilene, Tex.: A.C.U. Press, 1991), 340. [6]Robert Jamieson, A. R. Fausset, and David Brown, *Commentary on the Whole Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961), 274. [7]Rawlinson, 122. [8]J. Robert Vannoy, notes on 2 Kings, *The NIV Study Bible*, ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 534. [9]తరువాత పాఠములో, ఎలీషా తలను తీసి వేయుటకు యోరాము సిద్ధంగా ఉన్నాడు (2 రాజులు 6:31). అతడు "ద్విమనస్కుడై, తన సమస్త మార్గములయందు అస్థిరుడు" (యాకోబు 1:8). [10]Vannoy, 534.

[11]ఒక గ్రీకు భాగం "లేదు" అని ఎలీషా మాటలకు చేర్చుతుంది. కాని, అనేకమైన ప్రాచీన ప్రతులను NASB వాక్య భాగమును ఉంచుకొన్నారు. [12]David Roper, "Amazing Grace," in "Sermons I Like to Preach," *Truth for Today* (October 1997): 7.